హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత
- ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి పాలాభిషేకం

ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, బీఆర్‌ఎస్ నాయకులు

రాయికల్, జనవరి 28: కాంగ్రెస్ సర్కారు ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. రాయికల్ పట్టణంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రాయికల్ పట్టణంలో రూ.22 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని, రాయికల్‌ను గ్రామం నుంచి పట్టణంగా తీర్చిదిద్దిన ఘనత అప్పటి ఎంపీ కవితదేనని పేర్కొన్నారు. రాయికల్ పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేసిన తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికీ రాయికల్ పట్టణంలో శంకుస్థాపన చేస్తున్న పనులన్నీ కవిత మంజూరు చేసిన నిధులేనన్నారు. కాంగ్రెస్ ఈనె 26న రైతుభరోసా ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. అనంతరం రాయికల్ మున్సిపాలిటీ ఏర్పాటు కృషి చేసిన ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి ఆమె నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. అలాగే, నూతనంగా ఏర్పడిన రాయికల్ ప్రెస్ జేఏసీ కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ రాయికల్ పట్టణ, మండల అధ్యక్షులు ఎలిగేటి అనిల్, బర్కం మల్లేశ్, ఏఎంసీ మాజీ చైర్మన్లు ఎలగందుల ఉదయశ్రీ, మారంపెల్లి రాణి, మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, మహేశ్ గౌడ్, సాయికుమార్, సువర్ణ, సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, కంటె గంగారాం, మాజీ ఉప సర్పంచ్ సాగర్‌రావు, మైనార్టీ విభాగం మండలాధ్యక్షుడు చాంద్ పాషా, మాజీ కో ఆప్షన్ మెంబర్ సోహైల్, ఎస్సీ విభాగం అధ్యక్షుడు నీరటి శ్రీను, యువజన విభాగం నాయకులు అభికృష్ణ, కోల కుమార్, నాయకులు ప్రతాప్ రెడ్డి, రొట్టె శ్రీను, బాబా, లక్ష్మి, రాంచంద్రం, మహేశ్, వినోద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు

మెట్‌పల్లి, జనవరి 28: హత్యాయత్నం కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తూ మెట్‌పల్లి అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి నాగేశ్వర్‌రావు మంగళవారం తీర్పునిచ్చారు. మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన రేగుంట చిన్న లక్ష్మయ్యకు అదే గ్రామానికి చెందిన సల్వాల రాజేందర్‌కు మధ్య భూ వివాదం ఉంది. ఈక్రమంలో 2017లో ఇద్దరి మధ్య గొడవ జరుగగా, చిన్న లక్ష్మయ్య రాజేందర్‌పై గొడ్డలితో దాడి చేయడంతో గాయాలయ్యాయి. రాజేందర్ భార్య పద్మ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసు దర్యాప్తులో బాగంగా అప్పటి ఎస్ఐ రాము సాక్ష్యాలను సేకరించి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కేసు పూర్వపరాల పరిశీలన, వాద, ప్రతివాదనల అనంతరం నేరం రుజువు కావడంతో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 2 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. తీర్పు వెలువడిన వెంటనే నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని జిల్లా జైలుకు తరలించారు. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేసిన ఎస్ఐ రాము, సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టి వాంగ్మూలం ఇప్పించడంలో కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ కవితను ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ రాములు అభినందించినట్లు సీఐ తెలిపారు.

మాట్లాడుతున్న బీసీ జనసభ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజారం యాదవ్

అక్రమ కేసులు పెట్టడం సరికాదు

- బీసీ జనసభ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజారం యాదవ్

మల్లాపూర్, జనవరి 28: కాంగ్రెస్ నాయకులు బలహీన వర్గాలకు చెందిన వారిపై అక్రమంగా కేసులు పెట్టడం సరికాదని బీసీ జనసభ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజారం యాదవ్ పేర్కొన్నారు. ఇటీవల మల్లాపూర్‌లో నిర్వహించిన గ్రామసభలో అధికారులు, ప్రజల సమక్షంలో గొడవ జరుగగా, కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డి బలహీన వర్గాలకు చెందిన నలుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించారని ఆరోపించారు. కేసు నమోదైన వారిని మంగళవారం ఆయన పరామర్శించడంతో పాటు బీసీ సంఘాల నాయకులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజారం యాదవ్ మాట్లాడుతూ, గ్రామసభలో ప్రొటోకాల్, గ్రామంలో నెలకొన్న సమస్యలపై అధికారులను ప్రశ్నిస్తుండగా, అక్కడే ఉన్న జలపతిరెడ్డి కక్ష పూరితంగా వ్యవహరించి, ముద్దం శరత్‌గౌడ్, బండి లింగస్వామిగౌడ్, భైరి రవికుమార్, భైరి రాకేశ్ కుమార్‌పై ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఓ మండలస్థాయి నాయకుడితో కలిసి పోలీసుల సహకారంతో అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించడం సరికాదని మండిపడ్డారు. అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, కేసులు పెట్టించిన జలపతిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మల్లాపూర్‌లో రాష్ట్ర సంఘం నాయకులతో కలిసి తరలివచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఆయన వెంట బీసీ సంఘం నాయకులు పుప్పాల లింబాద్రి, తొగిటి అంజయ్య, లక్కం మల్లేశ్, గొల్లపల్లి రామాగౌడ్, తోట శ్రీనివాస్, దేవ మల్లయ్య, సంగ గంగరాజం, గౌరు నాగేశ్, గణవేని మల్లేశ్, ద్యాగ గంగారెడ్డి, రెబ్బటి రాజేందర్, చింతల రమేశ్, చిట్యాల లక్ష్మణ్, రాజోజి సాయిరాం, నర్సయ్య, సిద్ధయ్య, ఎండీ సాదుల్లా, రాజేశ్, చంద్రప్రకాశ్, మహేందర్, హరీశ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

డైరీ ఆవిష్కరణ

జగిత్యాల, జనవరి 28: తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ఎల్ మనోహర్, జిల్లా సహాయ సంచాలకుడు, జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి డాక్టర్ బోనగిరి నరేశ్ ఆవిష్కరించారు. టీఎన్జీవీఏ అధ్యక్షుడు కందుకూరి పూర్ణ చందర్, ఉపాధ్యక్షుడు రవి, కోశాధికారి గణేశ్, కార్యదర్శి నాగేందర్‌రెడ్డి, టీఎన్జీవో అధ్యక్షుడు, కేంద్ర సంఘం నాయకులు రవీందర్, రాజ్‌కుమార్, ఆనంద్, పర్యవేక్షకులు అశోక్, సీనియర్ అసిస్టెంట్ శైలజ, సభ్యులు పాల్గొన్నారు.

అడ్వయిజరీ కమిటీ సమావేశం

జగిత్యాల, జనవరి 28: జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ అధ్యక్షతన మంగళవారం జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, నూతన సలహా సంఘాన్ని జిల్లా స్థాయి మల్టీ మెంబర్, అప్రోపరియట్ అథారిటీ కలెక్టర్ ఆమోదంతో ఏర్పాటు చేశామని, మొదటి స్థాయి సంఘ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం అమలవుతున్న నియమ నిబంధనలపై కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ కనకదుర్గ, డాక్టర్ ఎం శ్రీనివాస్, ఏ శ్రీనివాస్, విశ్వభారతి, పూర్ణచందర్, న్యాయవాది రామకృష్ణారావు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు మంచాల కృష్ణ, భూపతి, కరుణ, తవుటు రామచంద్రం, భూమేశ్వర్, తరాల శంకర్, రాజేశం, శ్యామ్ పాల్గొన్నారు.

పేదల ఆశలపై సర్కారు నీళ్లు

పేదల ఆశలపై కాంగ్రెస్ సర్కారు మళ్లీ నీళ్లు చల్లింది. సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారులకు కోత పెట్టింది. ఇటీవల ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలుకు జిల్లాలో ఎంపికైన పైలెట్ గ్రామాల్లో వందశాతం అమలు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం కొందరికే అమలు చేసింది. అందులోనూ అనర్హులకు చోటు కల్పించి, అర్హులకు మొండిచేయి చూపిందని, ఆశ పెట్టి మోసం చేయడం సరికాదని ప్రజానీకం మండిపడుతున్నది. తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నది. ఈ క్రమంలో పలువురు తమ అభిప్రాయాలు వెల్లడించారు.

-మెట్‌పల్లి రూరల్/కొడిమ్యాల/కోరుట్ల రూరల్, జనవరి 28

జాగ ఉన్నా ఇందిరమ్మ ఇల్లు రాలేదు

నా భర్త కాంతయ్య జనశక్తిలో దళనాయకుడు. 1993లో కథలాపూర్ మండలం అంబారిపేట వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయిండు. కూలీ నాలి జేసి కొడుకును సాకిన. ఐదు నెలల కిందట గల్ఫ్‌కు పోయిండు. నేను అద్దె ఇంట్లోనే ఉంటున్న. ఏడాది కిందట ఎన్నికల ముందు బీఆర్‌ఎస్ ప్రభుత్వం నాకు విట్టంపేటలోనే 75 గజాల ప్లాటు ఇచ్చింది. మస్తు సంబురపడ్డా. కాంగ్రెస్ సర్కారు అచ్చినంక ప్లాటులో ఇల్లు కట్టుకుందామని ఇందిరమ్మ ఇంటికి, ఆత్మీయ భరోసాకు దరఖాస్తు జేసిన. సొంత ప్లాటు ఉన్నోళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తమన్నరు. మరి నాకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన సొంత ప్లాటు ఉన్నా, ఇందిరమ్మ ఇల్లు ఇయ్యలేదు. అట్లనే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లిస్టులో కూడా నా పేరు రాలేదు. నాకు ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి.

- దుబ్బాల లత, విట్టంపేట (మెట్‌పల్లి మండలం)

ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

నా పేరు మీద భూమి లేదని నాకు ఇందిరమ్మ ఇల్లు రాలేదు. మా పూర్వీకులది కొంత స్థలం ఉంది. ఆ స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెయ్యాలి.

- నక్క రజిత, సర్వరాజ్‌పూర్ (కోరుట్ల మండలం)

ఇందిరమ్మ అత్మీయ భరోసా డబ్బులు పడలేదు

అధికారులు శనివారం రాత్రి అగమేగాల మీద గ్రామానికి వచ్చారు. గీ రాత్రిపూట అధికారులు వచ్చుడు ఏంది అనుకున్నం. మీరు కట్టపనికి ఉపాధి హామీ పనికి వెళ్లినందున సంవత్సరానికి రూ. 12 వేలు వస్తాయని చెప్పారు. తెల్లారి ఆదివారం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి పత్రాలు ఇచ్చారు. ఇప్పటి వరకు రూపాయి పడలేదు. గ్రామంలో 13 మందిని ఎంపిక చేయగా ఎవరికి డబ్బులు పడలేదు.

-గాలిపెల్లి వెంకటవ్వ, రామ్‌సాగర్ (కొడిమ్యాల మండలం)

రేచపల్లిలో వైద్య శిబిరం

గ్రామస్తులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

సారంగాపూర్, జనవరి 28: రేచపల్లి గ్రామంలో మంగళవారం కరీంనగర్‌లోని ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని మాజీ ప్రజాప్రతినిధులు ప్రారంభించగా, వైద్యులు 272 మందికి వివిధ పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, ప్రోగ్రామ్ మేనేజర్ గీతా రెడ్డి, నెట్‌వర్క్ అధికారి ప్రకాశ్, ఆర్గనైజర్లు శ్యామల, రాజేశం, గంగాధర్, నాయకులు కరబూజ మల్లేశం, బొడుగం తిరుపతి రెడ్డి, జోగిన్‌పెల్లి శ్రీనివాస్, రమేశ్, సందుపట్ల మల్లేశం, ఎర్ర శ్రీహరి, మోత్కూరి రమేశ్, దీటి సురేశ్, బేర మహేశ్, వైద్యులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేరెళ్ల హత్య కేసులో మరో నిందితుడి అరెస్ట్

ధర్మపురి, జనవరి 28: ధర్మపురి మండలం నేరెళ్ల అటవీ ప్రాంతంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాహూల్ సూర్యప్రకాశ్ సింగ్ హత్య కేసులో నేరెళ్లకు చెందిన మేరుగు లక్ష్మణ్‌ను మంగళవారం అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాంనర్సింహారెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం... నేరెళ్ల అటవీ ప్రాంతంలో యూపీకి చెందిన రాహూల్ సూర్యప్రకాశ్‌సింగ్‌ను గత నెల 18న హత్య చేసిన కేసులో కమలాపూర్‌కు చెందిన నేరెళ్ల గోపాల్, నేరెళ్లకు చెందిన గండికోట శేఖర్‌ను అప్పుడే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా నేరెళ్లకు చెందిన మేరుగు లక్ష్మణ్‌కు కూడా సంబంధం ఉందని నిర్ధారణ కావడంతో మంగళవారం అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

यूनियन बैंक ऑफ़ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
మెట్‌పల్లి శాఖ (03681)
ఖాది కాంప్లెక్స్, మెయిన్ రోడ్,
మెట్‌పల్లి, జగిత్యాల -505 325.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) {రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెట్‌పల్లి శాఖ (03681)** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తం 30-09-2024 నాటికి **రూ. 17,09,443.36 (పదిహేడు లక్షల తొమ్మిది వేల నాలుగు వందల నలభై మూడు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) + ABPTL ఖాతాలో** తెలిపిన నెలవారి వాయిదాలు మరియు వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/హామీదారులు/ తనఖాదారులు: **1. శ్రీ కుమార స్వామి పర్వతాల,** తండ్రి పర్వతాల వెంకట స్వామి, ఇ.నం. 3-1/3, వెల్లుల, మెట్‌పల్లి, జగిత్యాల-505325, **2. శ్రీ రాజ మల్లయ్య వేముల,** తండ్రి బొర్రయ్య, ఇ.నం. 11-120, వెల్లుల (గ్రా), మెట్‌పల్లి, జగిత్యాల-505325, కోరుతూ 07-10-2024 తేదీగల డిమాండ్ నోటీసులు జారీచేశారు.

రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్‌లోని రూల్ 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **24-01-2025న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 30-09-2024 నాటికి **రూ. 17,09,443.36 (పదిహేడు లక్షల తొమ్మిది వేల నాలుగు వందల నలభై మూడు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు నెలవారి వాయిదాలు కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెట్‌పల్లి శాఖ (03681)** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుటకు రుణగ్రహీతకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానించారు.

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

మెట్‌పల్లి (మం), వెల్లుల గ్రామం, గ్రామ పంచాయత్ వెల్లుల వద్ద విస్తీర్ణం 741.75 చ||అ||ల వరకు నిర్మించబడిన ఏరియా, 165.58 చ||గజాల (138.44 చ||మీ||ల) RCC మేరకు నివాస భవనం ఇ.నం. 3-1/4 యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** బండలింగాపూర్ నుండి వెల్లుల రోడ్డు, **దక్షిణం:** షెర్ల దశరథం ఖాళీ ప్రదేశం, **తూర్పు:** రోడ్డు, **పడమర:** రోడ్డు.
పైన తెలిపిన ఆస్తి **శ్రీ పర్వతాల కుమార స్వామి, తండ్రి: శ్రీ వెంకట స్వామి**కు చెందినది. ఇది ఫ్రీహోల్డ్ ఆస్తి.

ప్రమరణ తేది: 29-01-2025, ప్రదేశం: మెట్‌పల్లి.
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

यूनियन बैंक ऑफ़ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
మెట్‌పల్లి శాఖ (03681)
ఖాదీ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, మెట్‌పల్లి
జగిత్యాల-505325

స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు) {రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెట్‌పల్లి శాఖ** (03681) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తం 30-09-2024 నాటికి **రూ. 9,59,502.05 (తొమ్మిది లక్షల యాభై తొమ్మిది వేల అయిదు వందల రెండు రూపాయల ఐదు పైసలు మాత్రమే) + HLPGN ఖాతాలో** తెలిపిన నెలవారి వాయిదాలు మరియు వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/హామీదారులు/ తనఖాదారులు: 1. **శ్రీమతి అక్కెనపల్లి భాగ్యలక్ష్మి, భర్త: ఆంజనేయులు,** ఇం.నెం. 7-3-348, చైతన్యనగర్, మెట్‌పల్లి, జగిత్యాల జిల్లా, తెలంగాణ-505325. 2. **శ్రీ అక్కెనపల్లి ఆంజనేయులు,** ఇం.నెం. 7-3-348, చైతన్యనగర్, మెట్‌పల్లి, జగిత్యాల జిల్లా, తెలంగాణ-505325. 3. **శ్రీ అక్కెనపల్లి దినేష్, తండ్రి అక్కెనపల్లి ఆంజనేయులు,** ఇం.నెం. 1-3-348, చైతన్యనగర్, మెట్‌పల్లి, జగిత్యాల జిల్లా, తెలంగాణ-505325 వారిని కోతూ 08-10-2024 తేదీగల డిమాండ్ నోటీసులు జారీచేసారు.

రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్‌లోని రూల్ 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **24-01-2025న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 30-09-2024 నాటికి **రూ. 9,59,502.05 (తొమ్మిది లక్షల యాభై తొమ్మిది వేల అయిదు వందల రెండు రూపాయల ఐదు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు నెలవారి వాయిదాలు కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెట్‌పల్లి శాఖ** (03681) చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించడానికి రుణగ్రహీత అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్‌లోని సబ్ సెక్షన్ (8) లోని నిబంధలపై రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించారు.

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

జగిత్యాల జిల్లా-505325, మెట్‌పల్లి, దుబ్బవాడ, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు నివాస భవనం ఇంటి నం. 2-2-77/A/B యొక్క విస్తీర్ణం 151.6 చదరపు గజాలు నివాసపు ఇల్లు యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: జగితి భూమయ్య ఇంటి నం.2-2-77/ఎ యొక్క ఇల్లు, దక్షిణం: జగితి గంగారాం ఖాళీ ప్రదేశం, తూర్పు: కూర్మ సంగం యొక్క కొత్త ఇల్లు, పడమర: 18 అడుగుల వెడల్పు రోడ్డు.
పై ఆస్తి శ్రీమతి భాగ్యలక్ష్మి అక్కెనపల్లి భర్త శ్రీ ఆంజనేయులుకు చెందినది. అది ఫ్రీ హోల్డ్ ఆస్తి.

ప్రమరణ తేది: 29-01-2025, **ప్రదేశం:** మెట్‌పల్లి
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

यूनियन बैंक ऑफ़ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
మల్లియాల్ శాఖ (34040)
ఇం.నెం. 3-22, లక్ష్మీనివాస్, వీక్లీ బజార్,
మల్లియాల్, జగిత్యాల జిల్లా -505 452.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) {రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మల్లియాల్ శాఖ (34040)** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తం 09-10-2023 నాటికి **రూ. 11,65,145.95 (పదకొండు లక్షల అరవై ఐదు వేల నూట నలభై ఐదు రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే)** + TLU15 ఖాతాలలో తెలిపిన నెలవారి వాయిదాలు మరియు వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/హామీదారులు/ తనఖాదారులు: **1. శ్రీమతి తోట్ల రాధ, భర్త: సత్తయ్య,** ఇం.నెం. 2-68, దోమలకుంట గ్రామం, పెగడపల్లి మండలం, జగిత్యాల జిల్లా-505 452. **2. శ్రీ తోట్ల సత్తయ్య, తండ్రి: శ్రీ మల్లయ్య,** ఇం.నెం. 2-68, దోమలకుంట గ్రామం, పెగడపల్లి మండలం, జగిత్యాల జిల్లా-505 452 వారిని కోరుతూ 09-10-2023 తేదీగల డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్‌లోని రూల్ 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **27-01-2025న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 09-10-2023 నాటికి **రూ. 11,65,145.95 (పదకొండు లక్షల అరవై ఐదు వేల నూట నలభై ఐదు రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు నెలవారి వాయిదాలు కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మల్లియాల్ శాఖ (34040)** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించడానికి రుణగ్రహీతకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానించారు.

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

ఆస్తి నెం. 1: జగిత్యాల జిల్లా, దోమలకుంట గ్రామ పంచాయతీ, అరవెల్లి శివారు, పెగడపల్లి మండలం సర్వే నెం. 1440/^Hలో గల విస్తీర్ణం 320 చ.గజాలు, ఇం.నెం. 1-3/2/1పై భవన నిర్మాణం మరియు భూమి యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: కొనుగోలుదారు ఖాళీ భూమి, పడమర: పుప్పాల లక్ష్మీరాజం భూమి, తూర్పు: రోడ్, దక్షిణం: జెట్టి ఐలయ్య భూమి.
ఆస్తి నెం. 2: జగిత్యాల జిల్లా, దోమలకుంట గ్రామ పంచాయతీ, అరవెల్లి శివారు, పెగడపల్లి మండలం సర్వే నెం. 1440/^H వద్ద గల 285 చ.గజాల విస్తీర్ణపు ఏరియాలో ఉన్న భూమి యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: 12 అడుగుల రోడ్ తర్వాత మరాటి శంకరయ్య ఖాళీ భూమి, పడమర: అమ్మకందారు ఖాళీ భూమి, తూర్పు: రోడ్, దక్షిణం: ఇం.నెం. 1-3/2/12 కొనుగోలుదారు ఇల్లు.
పైన తెలిపిన ఆస్తి **శ్రీమతి తోట్ల రాధ, భర్త: సత్తయ్య**కు చెందినది మరియు ఇది ఫ్రీహోల్డ్ ప్రాపర్టీ.

ప్రమరణ తేది: 29-01-2025, ప్రదేశం: మల్లియాల్.
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

'విజయవంతం చేయాలి'

జగిత్యాల, జనవరి 28: హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో ఫిబ్రవరి 2న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో మాదిగ విద్యార్థి యువగర్జన సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు మెడపట్ల దుబ్బయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మాదిగ విద్యార్థులు, యువకులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల రూరల్, జనవరి 28: బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో మిషన్‌శక్తి పథకం, మహిళా సాధికారత కేంద్రం, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 22 నుంచి మార్చి 8వ తేదీ వరకు చేపట్టనున్న కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా సంక్షేమాధికారి నరేశ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్, జిల్లా ఇంటర్ విద్యాధికారి నారాయణ తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
★Guggilla Kishor (old Name) S/o. Guggilla Kistaiah H.No. 13-102, Dharmapuri Town & Mandal, Jagtial Dist. T.G. My Name was change to Guggilla Kishore (New Name) S/o.Guggilla Kistaiah.
NTK-0000

వాస్తు చూడబడును
★వాస్తు చూడటం, ఇంటి మోడల్ ప్లానులు తీయడం, భూమి కొలతలు తీయడం, ఆటోక్యాడ్‌లో డ్రాయింగ్ చేయడం నేర్పబడును, వాస్తు చూడబడును. సంప్ర|| M. రాజేష్, సెల్ : 9502438614
NTK-00000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం **200/- మాత్రమే**
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి **50/- మాత్రమే**
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

జగిత్యాల అభివృద్ధికి కృషి

జగిత్యాల, జనవరి 28: జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్‌లో మంగళవారం ఆయన జగిత్యాలకు చెందిన 202 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 59 మందికి రూ.19 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్లు అడువాల జ్యోతి, గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు అబ్దుల్ ఖాదర్, ముజాహిద్, బాలే శంకర్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

సారంగాపూర్, జనవరి 28: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సామాజిక సేవకుడు, ఇంపాక్ట్ ట్రైనర్ రేణికుంట రమేశ్ సూచించారు. బీర్‌పూర్ మండలం తుంగూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేణికుంట రమేశ్ మాట్లాడుతూ, విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగభూషణం, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలి

మల్యాల, జనవరి 28: మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయ సమీపంలో ఓ ఇంటిపై సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కాలనీ వాసులు మంగళవారం టెలికాం శాఖ అధికారులకు విన్నవించారు. మండల కేంద్రంలో ఒకే ప్రాంతంలో ఇప్పటికే రెండు సెల్ టవర్లను నిర్మించి బూస్టర్లను సైతం ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రస్తుతం మరో సెల్‌టవర్ నిర్మాణం చేపడుతున్నారని, వెంటనే నిలిపివేయాలని కోరారు.

సర్వాపూర్‌ను సందర్శించిన డీఆర్డీవో

మల్యాల, జనవరి 28: మండలంలోని సర్వాపూర్‌ను మంగళవారం డీఆర్డీవో రఘువరన్ సందర్శించారు. గ్రామంలోని నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు మంజూరైన స్వయం ఉపాధి యూనిట్లను పరిశీలించి, అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఆయన వెంట ఎంపీడీవో అవునూరి స్వాతి, ఏపీవో శ్రీనివాస్, ఈసీ మనోజ్, టీఏ లావణ్య తదితరులున్నారు.

కుల బహిష్కరణ చేసిన వారిపై కేసు

జగిత్యాల రూరల్, జనవరి 28: జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి గ్రామంలో కుల బహిష్కరణ చేసిన ఐదుగురిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సధాకర్ తెలిపారు. బాలపెల్లికి చెందిన దొందరి గంగారం కుటుంబ సభ్యులతో కుల సంఘం సభ్యులు మాట్లాడడం లేదని, గ్రామంలో జరిగే జాతర ఉత్సవాలకు రావద్దని తీర్మానం చేసినట్లు చెప్పారు. దొందరి గంగారాం ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పశువైద్య శిబిరాలు

జగిత్యాల రూరల్, జనవరి 28: మోరపల్లిలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. 80 పశువులకు వివిధ పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి ఎస్ఎల్ మనోహర్, పశు వైద్యాధికారి డాక్టర్ నరేశ్ రెడ్డి, సిబ్బంది నాగేందర్, రవీందర్, రమేశ్, బక్కయ్య, పోచయ్య, అహ్మద్, రైతులు పాల్గొన్నారు.

ధర్మపురి, జనవరి 28: ధర్మపురి మండలం కొసునూర్‌పల్లిలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. 120 పశువులకు వివిధ పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. అలాగే, పాడి రైతులకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి, సారంగాపూర్, వెనుగుమట్ల పశువైద్యాధికారులు వేణుగోపాల్, సునీల్, తిరుపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

కోరుట్ల రూరల్, జనవరి 28: మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర శాఖ సహాధ్యక్షుడు వేల్పుల స్వామి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యూపీపీటీ జిల్లా అధ్యక్షుడు కట్కం నరేందర్, గౌరవాధ్యక్షుడు సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మల్లాపూర్, జనవరి 28: మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను మంగళవారం అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారం యాదవ్ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి లక్కం మల్లేశ్‌యాదవ్, మండలాధ్యక్షుడు సంగ గంగరాజం, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు రెబ్బస్ రాజేందర్, నాయకులు భైరి రవికుమార్, తోట్ల రవి, పోతర్ల ప్రవీణ్, తోట్ల మహేందర్, కంటే నర్సయ్య, సంపతి హరీశ్, రాజ్‌కుమార్, శ్రీనువాస్, సందీప్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

మల్యాల, జనవరి 28: మల్యాల ఎక్స్ రోడ్ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మండలంలోని పదో తరగతి విద్యార్థులకు 'పరీక్షలు ఏ విధంగా రాయాలి' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. డీఈవో రాము, ఎంఈవో జయసింహారావు, రీసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

కార్గో సేవలను వినియోగించుకోవాలి

రాయికల్, జనవరి 28: రాయికల్ పట్టణ, మండల ప్రజలు కార్గో లాజిస్టిక్ సేవలను వినియోగించుకోవాలని ఆర్టీసీ అధికారి రామారావు కోరారు. రాయికల్ పట్టణంలోని పాత బస్టాండ్‌లో కార్గో లాజిస్టిక్స్ కౌంటర్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్గో సేవలపై మార్కెటింగ్ టీమ్‌తో కలిసి కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. వివరాలకు రాయికల్ ఏజెంట్ శ్రీకాంత్ సెల్ నంబర్ 99499 70018లో సంప్రదించాలని పేర్కొన్నారు.

కోరుట్ల, జనవరి 28: పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ అందిస్తున్న కార్గో లాజిస్టిక్ సేవలను వినియోగించుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ మనోహర్ కోరారు. పట్టణంలో మంగళవారం కార్గో లాజిస్టిక్స్ ఏటీఎం రామారావు ఆధ్వర్యంలో కరీంనగర్ రీజినల్ మార్కెటింగ్ టీంతో కలిసి కార్గో సేవలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు కార్గో పార్సిల్ సేవలు ఎక్కువగా వినియోగించుకున్న కస్టమర్లను డీఎం సన్మానించారు. కార్యక్రమంలో కార్గో రీజినల్ మార్కెటింగ్ టీం ప్రతినిధులు, ఆర్టీసీ కార్గో నిర్వాహకులు పాల్గొన్నారు.

సౌదీ అరేబియాలో రోడ్డు ప్రమాదం

- మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేగుంట వాసి మృతి

మెట్‌పల్లి, జనవరి 28: సౌదీ అరేబియాలోని జిజాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేగుంటకు చెందిన కాపెల్లి రమేశ్ (31) మృతి చెందాడు. జిజాన్ అరమ్‌కో రిఫైనరీ రోడ్డులో సోమవారం మినీ బస్సును ట్రక్కు ఢీకొన్న ఘటనలో 15 మంది మృతి చెందారు. అందులో భారతదేశానికి చెందిన 9 మంది వలస కార్మికులు ఉన్నారు. అయితే, ఈ ప్రమాదంలో రేగుంటకు చెందిన రమేశ్ మృతి చెందిన వారిలో ఉన్నట్లు కుటుంబసభ్యులకు ఆయన పనిచేసే కంపెనీకి చెందిన సూపర్‌వైజర్ సమాచారం అందించారు. అలాగే, ఈ ప్రమాదంలో ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన ఇద్దరు తీవ్రంగా గాయపడి దవాఖానలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. రమేశ్‌కు తల్లిదండ్రులు రాజిరెడ్డి, లక్ష్మి, భార్య శ్వేత, 6, 3 సంవత్సరాల ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. దవాఖానలో చికిత్స పొందుతున్న వర్షకొండకు చెందిన ఇద్దరి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆక్రమణకు గురైన భూమి పరిశీలన

జగిత్యాల రూరల్, జనవరి 28: జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ శివారులో ఆక్రమణకు గురైన భూమిని మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేనంబర్ 437లో సాగు భూమి ఎంత.. మోఖా మీద ఎంత మంది ఉన్నారు, ఎవరెవరు ఉన్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అపార్ స్పీడ్ ఆఫ్‌పై అవగాహన

మేడిపల్లి, జనవరి 28: భీమారం మండలం మన్నెగూడెంలోని శ్రీసరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో అపార్ స్పీడ్ ఆఫ్‌పై మంగళవారం కల్వకోట జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు అందె రాజేంద్రప్రసాద్ అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ దాసరి పరాందాం, తొగిటి జగదీశ్వర్‌కు అపార్ స్పీడ్ ఐడీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ రాధ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.